# మోడల్ పేపర్ - 1

# ప్రథమ భాష తెలుగు పేపర్–1

సమయం: గం.2:45 ని మార్కులు: 40

**పార్ట్ – A & B**

**పార్ట్ – A**

I అవగాహన – ప్రతిస్పందన 12 మా

1 అ) ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థం రాయండి 1×4=4 మా

అ. అనల జ్యోతుల నీ పతివ్రతల ౘాపాచారులై దాయ భూ
జనుజెల్లన్ నిజసంపదల్ దొఁఱంగి యస్తధ్వస్తులై పోరె? వి
త్తనమే నిల్చునె ? మున్నెఱంగమె పులస్త్యబ్రహ్మసంతాన? మో
జననీ! హైందవ భూమి నీ పగిది దుశ్చారిత్రముల్ సాగునే?

(లేదా)

ఆ వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటక పీఠ శిఖాధిరూఢయ
య్యాదిమ శక్తి, సంయమివరా! యిటు రమ్మనిపిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్

2. ఆ) కింది పద్యాలలో ఒక దానిని పూరించి భావాన్ని రాయండి 1×4=4 మా

అ. సురుచిర తారాకా.......... .......... ..............
........... ................. ............... .................
........... ................. ............... .................
........... ................. ............... .................పశ్చిమ దిక్తటుంబునన్

(లేదా)

ఆ. తనదేశంబు .......... .......... ..............
........... ................. ............... .................
........... ................. ............... .................
........... ................. ................ భక్త చింతామణీ!

ఇ) కింది పరిచిత గద్యాన్ని చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 4 × 1 = 4 మా

అమరావతి అద్భుతమైన శిల్పకళకు కాణాచి. అశోకుడు నిర్మించిన మహాబౌద్ధ స్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహాప్రాకారాన్ని నిర్మించాడు. క్రీ.శ. 1779లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయరుగా పనిచేసిన కల్నల్ కాలిన్ మెకంజీ అమరావతి శివారు ప్రాంతంలో ఉన్న దీపాల దిన్నె అని పిలిచే మట్టిదిబ్బ దగ్గర చల్లాచెదురుగా పడి ఉన్న అద్భుత

శిల్పసంపదను గుర్తించాడు. అమరావతి స్తూపం సమున్నత దశలో ఉన్నప్పుడు ఇక్కడి బౌద్ధ బిక్షువులు ప్రతిరోజూ ఇక్కడ వేలాదిగా దీపాలను వెలిగించే వారట. అందువల్ల ఈ ప్రదేశానికి దీపాల దిన్నె అనే పేరు వచ్చింది. బుద్ధుని జీవిత ఘట్టాలను శిల్పాలుగా మలచడానికి వితరణ చేసినవారి పేర్లు శాసనాలలో లిఖించారు. ఒక చర్మకారుడు పూర్ణకుంభశిల్పాన్ని తనవంతుగా దీపాల దిన్నెపై చెక్కించాడు. అనాదరణకు గురైన ఆ శిల్పసంపద గురించి ఆంగ్లప్రభుత్వానికి తెలియజేశాడు.

ప్రశ్నలు

3. దీపాల దిన్నెకు ఆ పేరు ఎలా వచ్చింది.
4. అనాదరణకు గురైన శిల్పసంపద అందరిని ఆకర్షించడానికి కారణం ఏమైయుంటుంది?
5. కల్నల్ కాలిన్ మెకంజీ ఏమి చేశారు?
6. నవ్యాంధ్ర రాజధానిని అమరావతిగా ఏర్పరచుటకు ప్రత్యేకత ఏమిటి?

**II స్వీయరచన** 18 మా

**ఈ కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.** $4 \times 2 = 8$ మా

7. ధన్యుడు పాఠ్యభాగ రచయిత చిన్నయసూరిని గురించి రాయండి.
8. 'ప్రబంధం' ప్రక్రియను వివరించండి?
9. ''కాలం చాలా విలువైనది'' ఎందుకు?
10. చరిత్రలో మైలు రాళ్ళుగా నిల్చిన అంశాలేవి? ఇవి దేనికి ప్రతీకగా భావిస్తున్నావు?

ఉ. కింది ప్రశ్నలకు 10, 12 వాక్యాలలో జవాబులు రాయండి. $2 \times 5 = 10$ మా

11. కోపం అన్ని అనర్థాలకు కారణం అనే విషయాన్ని భిక్షపాఠంలో వ్యాసుని పాత్ర ఆధారంగా వివరించండి.

(లేదా)

సముద్రలంఘనం పాఠం ఆధారంగా హనుమంతుని శక్తి సామర్థ్యాలను వివరించండి.

12. పల్లెటూరి జీవితం ఎప్పుడూ మనోహరంగా ఉండాలంటే, మానవ సంఘానికి ఆనందాన్ని పంచాలంటే మనము ఏమి చేయాలో బోయి భీమన్నగారు జానపదుని జాబు పాఠం ద్వారా అందించిన సందేశాన్ని విశ్లేషించండి.

(లేదా)

శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను వివరించండి.

## పార్ట్ - B

సమయం: 30 ని | మార్కులు: 10

**III** భాషాంశాలు (పద జాలం - వ్యారణాంశాలు)

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు గుర్తించి వాటికెదురుగా ఇవ్వబడిన కుండలీకరణాలలో సమాధానపు అంకెను వేయండి. $20 \times 1/2 = 10$ మా

1. అ సురులు అనగా (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి) ( )
   1. దేవతలు 2. పాములు 3. రాక్షసులు 4. గంధర్వులు

2. ఉపాధ్యాయుని దగ్గర ఉంటే విజ్ఞానం పెరుగుతుంది (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి) ( )
   1. స్థిరము 2. చేరువ 3. దూరంలో 4. అల్లంత దూరంలో

3. మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం విను వీధులలో రెపరెపలాడాలి (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి) ( )
   1. గొప్పతనం, పెద్దతనం 2. యశస్సుఖ్యాతి
   3. వైభవం, వైయక్తికం 4. పరిమళం, పారిజాతం

4. ఈ రేయి తమస్సు దట్టముగా అలుముకుండి (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి) ( )
   1. తమము, చీకటి 2. రాత్రి, పగలు 3. సందె, వెలుగు 4. మసక, వెలుతురు

5. నశించి పోనిది (వ్యుత్పత్త్యరము రాయండి) ( )
   1. బంగారము 2. అక్షరము 3. చదువు 4. పదవి

6. పున్నామ నరకం నుండి రక్షించువాడు (వ్యుత్పత్త్యర్థము రాయండి) ( )
   1. యముడు 2. ఇంద్రుడు 3. విష్ణువు 4. పుత్రుడు

7. 'రత్నము' అనే పదానికి వికృతి పదం గుర్తించండి. ( )
   1. రతనము 2. రచ్చ 3. యతనము 4. రత్తము

8. విద్దె పదానికి ప్రకృతి పదం గుర్తించండి. ( )
   1. విజ్జ 2. విద్య 3. విదియ 4. విజ్ఞ

9. మాతా తప్పు సైరింపు మీ – గీత గీసిన పదానికి పర్యాయపదం ( )

1. జనని, జనకులు 2. తల్లి, అమ్మ 3. తల్లిదండ్రులు 4. అమ్మనాన్నలు

10. ఆపాట విన్నప్పుడు మనసు ఉప్పొంగి తనువు రోమాంచిత మయినది (గీత గీసిన పదానికి నానార్థము గుర్తించండి) ( )

1. విజృంభణ 2. నిట్టవాడుచు 3. పల్లెపడుచు 4. దారి ముడుచు

11. వాఙ్మయము అభివృద్ధి చెందటం భాష లక్షణం (గీత గీసిన పదం సంధి) ( )

1. గసడదావాదేశ సంధి 2. ప్రాతాది సంధి 3. అనునాసిక సంధి 4. గుణసంధి

12. ‘‘పుణ్యావాసము’ను పవిత్రంగా చూడాలి (గీత గీసిన పదానికి సంధి విడదీయండి) ( )

1. పుణ్య+వాసము 2. పున్నె+వాసము 3. పుణ్ణె+నివాసము 4. పుణ్య+ఆవాసము

13. మానవ చరిత్రలో ప్రతి నిమిషం విలువైనదే గీతగీసిన పదం ఏ సమాసం ( )

1. ద్విగు సమాసం 2. నఞ్ తత్పురుష

3. షష్టీతత్పురుష 4. విశేషణ ఉత్తర పద కర్మధారయం

14. సంభావన పూర్వపద కర్మధారయ సమాసమునకు ఉదాహరణ ( )

1. రాతిమేఘము 2. భారతదేశము 3. మనోరథము 4. క్రియాశీలము

15. భరనభ భరవ ఏ పద్యానికి చెందిన గగాలు ( )

1. చంపకమాల 2. శార్ధూలం 3. సీసం 4. ఉత్పలమాల

16. మత్తేభ పద్యములో యతి ఎన్నవ అక్షరము ( )

1. 11 2. 13 3. 10 4. 14

17. శివరాజంతట మేల్ముసుంగు తెరలో స్నిగ్ధాంబుధ చ్ఛాయలో – ఏ పద్యపాదం ( )

1. మత్తేభము 2. చంపకమాల 3. ఉత్పలమాల 4. శార్ధూలము

18. ‘మానవా నీ ప్రయత్నం మానవా!’ – ఏ అలంకారం ఉంది. ( )

1. ముక్త పదగ్రస్తము 2. యమకము 3. లాటానుప్రాస 4. వృత్యానుప్రాస

19. మా చెల్లి తాడి చెట్టంత పొడవుంది – ఏ అలంకారం ఉంది. ( )

1. ఉపమ 2. ఉత్ప్రేక్ష 3. అతిశయోక్తి 4. రూపకం

20. ఒకే పదాన్ని అర్థం ఒకటే అయినా తాత్పర్య బేధంతో ప్రయోగించడం ఏ అలంకారం ( )

1. వృత్యాను ప్రాస 2. లాలాను ప్రాస 3.ఛేకానుప్రాస 4. యమకము.